# సంగారెడ్డి



## మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఆహ్వానం



గోడపత్రికను విడుదల చేస్తున్న మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

కోహీర్, ఏప్రిల్ 18 : మండలంలోని నాగిరెడ్డిపల్లిలో వచ్చే నెల 3 నుంచి 6 తేదీ వరకు నిర్వహించే దుర్గాభవానీ మాత జాతరోత్సవాలకు సంబంధించిన గోడ పత్రికలను శుక్రవారం హైదరాబాద్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు విడుదల చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించే వేడుకలకు హాజరుకావాలని వారిని ఆహ్వానించారు. సొసైటీ చైర్మన్ స్రవంతిరెడ్డి, మాజీ ఎంపీటీసీ రాములు, నర్సింహులు, మహేశ్, రవి, నేతలు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పారదర్శకంగా జరగాలి



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

కంది, ఏప్రిల్ 18 : ఇందిరమ్మ ఇండ్ల ఎంపికను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కంది మండలం ఇంద్రకరణ్ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ కమిటీ సమావేశాన్ని నిర్వహించి పలు సూచనలు, సలహాలు చేశారు. అర్హులైన లబ్ధిదారులకే ఇండ్లు మంజూరు చేయాలని సూచించారు. సమావేశంలో ఎంపీవో మహేందర్‌రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రైల్వే అండర్‌పాస్.. ప్రయాణికుల అవస్థలు



బ్రిడ్జి కింద నిలిచిన వర్షపునీరు ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

రామచంద్రాపురం, ఏప్రిల్ 18 : తెల్లాపూర్‌లోని అంబేద్కర్ కాలనీ వద్ద ఉన్న రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జి వద్ద చిన్నపాటి వర్షానికే మోకాల లోతు నీరు నిలుస్తున్నాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శుక్రవారం సాయంత్రం కురిసిన వర్షంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బీహెచ్‌ఈఎల్ నుంచి తెల్లాపూర్‌కి రావాలంటే రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జి కింది నుంచే రావాల్సి ఉంటుంది. అండర్‌పాస్ బ్రిడ్జిని విస్తరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## చెరువులు,కుంటలను కాపాడాలి



ఎర్దనూర్ శివారులో కబ్జాకు గురవుతున్న చెరువును పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

సంగారెడ్డి/కంది, ఏప్రిల్ 18 : క్రషర్ల పేరుతో చెరువులు,కుంటలను ధ్వంసం చేస్తూ కబ్జాలకు పాల్పడుతున్న క్రషర్ యజమాన్యాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జయరాజు డిమాండ్ చేశారు. కంది మండలం ఎర్దనూర్ గ్రామ శివారులోని 231 సర్వే నంబర్‌లో గల వీసాండ్ అగ్రిగేట్స్, బ్లూ రాక్ క్రషర్ల యజమన్యాలు ఆక్రమించిన తూము కుంట, కమ్మరోని కుంటలను వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్నారు. శుక్రవారం సీపీఎం నాయకులు ఎర్దనూర్ శివారులోని చెరువులు, కుంటలను పరిశీలించారు. ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, కాల్వలను కబ్జా చేసి రాళ్లు మట్టితో నింపుతున్న పట్టించుకునే వారే లేరన్నారు. వెంటనే స్పందించి సంబంధిత క్రష ర్ యజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. సీపీఎం నాయకులు నర్సింహులు, శ్రీనివాస్, శేఖర్, రత్నయ్య, శంకరయ్య, భిక్షపతి పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

పటాన్‌చెరు, ఏప్రిల్ 18 : సువేన్ ఫార్మా ఫ్యాక్టరీలో పని చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కారం చేసేందుకు యాజమాన్యం కృషి చేయలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు రాజయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం పటాన్‌చెరు మండలంలోని పాశమైలారం పారిశ్రామిక వాడలో ఉన్న సువేన్ ఫార్మా కంపెనీ కార్మికుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్మికులను వెంటనే బోనస్ చెల్లించి, ఇంక్రిమెంట్లు ఇవ్వాలని కోరారు. కార్మికుల సమస్యలపై మే 20న దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలన్నారు. కార్మిక చట్టాలను అమలు చేయకపోతే హక్కుల సాధన కోసం పోరాటం చేస్తామన్నారు. సమావేశంలో కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి వెంకటేశం, యూనియన్ నాయకులు అన్నా జీ, చంద్రయ్య, శ్రీనివాస్, ప్రభు, చంద్రకాంత్, రాములు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే

సంగారెడ్డి, ఏప్రిల్ 18 : పట్టణంలోని పోతిరెడ్డిపల్లి శివారులోని రాక్ చర్చిలో శుక్రవారం సంఘం సభ్యులు ఘనంగా గుడ్‌ఫ్రైడే సంబురాలు నిర్వహించారు. ఈ వేడుకలను రాక్ చర్చి పాస్టర్ యేసుపాల్ ఆధ్వర్యంలో పలు సంస్కాతిక కార్యక్రమాలు, ఆటలు, పాటలతో చర్చి ప్రాంగణం ప్రత్యేక ప్రార్థనలతో మార్మోగింది. ఈ వేడుకల్లో బ్రదర్ రాజు, ప్రవీణ్, చిరంజీవి, సురేశ్, సాలోమేన్‌తో పాటు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

**గుడ్‌ఫ్రైడే రోజు అపశృతి**

కంగ్టి, ఏప్రిల్ 18 : కంగ్టి మండలంలోని సుక్కల్‌తీర్థ్‌లో శుక్రవారం గుడ్‌ఫ్రైడే రోజు అపశృతి చోటుచేసుకుంది. క్రైస్తవులు చర్చిలో ప్రార్థనలు జరుపుకొంటున్న క్రమంలో ఇదురుగాలులు బలంగా వీయడంతో చర్చిపై ఉన్న రేకులు కుప్పకూలాయి. దీంతో అక్కడ ఉన్న భక్తులు బయటకు పరిగెత్తారు. నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. వీరికి ప్రాథమిక చికిత్స నిర్వహించారు.



ఈదురుగాలులకు కుప్పకూలిన చర్చి రేకులు

## అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



ఆటోమొబైల్ పరిశ్రమలో మాక్‌డ్రిల్ ద్వారా అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

జహీరాబాద్, ఏప్రిల్ 18 : అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని జహీరాబాద్ అగ్నిమాపక కేంద్రం అధికారి శ్రీనివాస్ అన్నారు. జాతీయ అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా ఐదో రోజు శుక్రవారం జహీరాబాద్ పట్టణ సమీపంలోని బూచినెల్లి గ్రామ శివారులోని ఎంజీ ఆటోమొబైల్ పరిశ్రమలోఅగ్నిమాపక వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పరిశ్రమలో గ్యాస్ సిలిండర్లు, విద్యుత్ తీగల వల్ల సంభవించే అగ్ని ప్రమాదాలపై మాక్‌డ్రిల్ ద్వారా నివారణ చర్యల గురించి అవగాహన కల్పించారు.అగ్ని మాపక అధికారులు, సిబ్బంది సలీం, పవన్, రామకృష్ణ, నాగరాజ్, కార్మికులు పాల్గొన్నారు.

**అందోల్‌లో..**

అందోల్, ఏప్రిల్ 18 : అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా జోగిపేటలో అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించినట్లు అగ్నిమాపకశాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

# గాలివాన బీభత్సం

### ఈదురుగాలులకు విరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు, ఎగిరిపోయిన రేకులు



మనూరులో కుర్తున్న వర్షం

ఝరాసంగం, ఏప్రిల్ 18 : మండల పరిధిలోని పలు గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. ఈదు గాలు కారణంగా ఇంటిపైకప్పు రేకులు ఎగిరిపోవడంతో పాటు కొన్ని చోట్ల చెట్లు విరిగిపోయాయి. బొప్పన్‌పల్లిలో విద్యుత్ స్తంభం విరిగి ఓ ఇంటిపై పడింది. దీంతో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. పిడుగుపాటుకు ఓ ఎద్దు మృత్యువాత పడిన ఘటన మండల పరిధిలోని నర్సాపూర్ గ్రామశివారులో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బసిరెడ్డి గాల్‌రెడ్డి అనే రైతు తన వ్యవసాయ పొలం వద్ద మేత కోసం ఎద్దును కట్టేశాడు.అక్కడ పిడుగు పడటంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. మూడు రోజు ల వ్యవధిలో కురిసిన అకా ల వర్షాలు, వీచిన ఈదురుగాలులకు అన్నదాతల ఆశలు నేలకూలాయి. ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

**కోహీర్‌లో భారీ వర్షం**

కోహీర్, ఏప్రిల్ 18 : మండలంలోని మనియార్‌పల్లి, నాగిరెడ్డిపల్లి, బిలాల్‌పూర్, పైడిగుమ్మల్, దిగ్వాల్, కవేలి, తదితర గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి మామిడి కాయలు నేల రాలాయి. ఈదురుగాలులు, వడగండ్ల వానతో మామిడి, బొప్పాయి, అరటి తోటలకు నష్టం చేకూరిం ది. తమను ఆదుకోవాలని రైతులు కోరారు. అధికారులు ఆయా గ్రామాల రైతుల పొలాలను సందర్శించి పంటల నష్టంపై నివేదికలను తయారు చేస్తున్నారు.

**మనూరులో మోస్తరు వర్షం**

మనూరు, ఏప్రిల్ 18 : మనూరు మండల పరిధిలోని పలు గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం మోస్తరు వర్షం కురిసింది. మధ్యాహ్నం వరకు ఎండతీవ్రత ఎక్కువగా ఉండి ఒక్కసారిగా గాలి దుమారంతో వర్షం కురవడంతో వాతావరణం ఒక్కసారిగ చల్లబడింది. గాలీ ఎక్కువగా రావడంతో మామికాయలు నేల రాలి పోయాయని పలు గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



కోహీర్‌లో నేలరాలిన మామిడికాయలు



బొప్పన్‌పల్లిలో ఇంటిపై పడ్డ విద్యుత్ స్తంభం

## మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ



జాతీయ రహదారిపై ఎగిసిపడుతున్న నీరు

సదాశివపేట, ఏప్రిల్ 18 : సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండల పరిధిలోని పెద్దాపూర్ సమీపంలో జాతీయ రహదారి 65 పక్కన్ మిషన్ భగీరథ పైప్‌లైన్ లీక్ అయ్యింది. దీంతో ఒక్కసారిగా నీరు పైకి ఎగిసిపడింది. జాతీయ రహదారిపైకి నీరు ఎగిసిపడటంతో వాహనదారులు కొద్ది సేపు ఇబ్బందులు పడ్డారు. వెంటనే స్థానికులు అధికారులకు సమాచారం ఇవ్వడంతో మరమ్మతు చర్యలు చేపట్టారు.

## రైతు సంక్షేమానికి ఆత్మ కమిటీ పనిచేయాలి

**మంత్రి దామోదర్ రాజనర్సింహ**



సమావేశంలోమాట్లాడుతున్న మంత్రి దామోదర రాజనర్సింహ

రాయికోడ్, ఏప్రిల్ 18 : రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ మెరుగైన విద్య,వైద్యం, నాణ్యమైన రోడ్డు సౌకర్యం కల్పించడమే లక్ష్యమని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. శుక్రవారం రాయికోడ్‌లో ఉన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం లో నూతనంగా ఏర్పాటు చేసిన రాయికోడ్ డివిజన్ ఆత్మకమిటీ చైర్మన్‌గా నాలచెరు కచూర్‌రావు ప్రమాణ స్వీకారానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లారు. అనంతరం శ్రీ వీరభద్రేశ్వరస్వామి అలయంలో జాతర మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక మార్కెట్ యా ర్డులో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సమావేశంలో సెట్విన్, చైర్మన్ గిరిధర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, జహీరాబాద్ అర్డీవో రాంరెడ్డి, ఏడీఏ సత్యనారాయణ, రాయికోడ్ ఏఎంసీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి జగదీశ్, ఎంపీడీవో షరీఫ్, తహసీల్దార్ విజయకుమార్, ఏఎంసీ కార్యాదర్శి రవి కుమార్, ఏవో సారికరెడ్డి, అలయ కమిటీ చైర్మన్ సతీశ్ పంతులు, ఈవో శివరుద్రయ్యస్వామి,ఆత్మకమిటీ పాలకవర్గ సభ్యులు ఉన్నారు.

## వైభవంగా సిద్ధేశ్వర జాతర



కంగ్టిలో రథోత్సవాన్ని కొనసాగిస్తున్న భక్తులు

కంగ్టి, ఏప్రిల్ 18 : సిద్ధేశ్వర జాతర ఘనంగా కొనసాగుతుంది. జాతరలో భాగంగా ప్రధానఘట్టమైన అగ్నిగుండం, రథోత్సవ కార్యక్రమం శుక్రవారం కన్నుపండువగా జరిగింది. ఈ ఉత్సవాలకు కర్నాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు వేలాదిగా తరలివచ్చారు. తెల్లవారుజామున రథం ఆవరణలో ఏర్పాటు చేసిన అగ్నిగుండంలో సిద్ధేశ్వరుడిని ప్రవేశించిన తర్వాత భక్తులు అగ్నిగుండంలో నడిచి తమ మొక్కలు తీర్చుకున్నారు. రథాన్ని 2 కిలోమీటర్ల మేరా దూరంలో ఉన్న సిద్దేశ్వరాలయం వరకు తీసుకెళ్లారు. కంగ్టి సీఐ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సై విజయ్‌కుమార్‌లు గట్టి బందోబస్తు నిర్వహించారు. శనివారం ఆలయ ఆవరణలో కుస్తీ పోటీలు ఉంటాయని ఆలయ చైర్మన్ వెంకటేశం గుప్తా, ఈవో శివరుద్రప్ప తెలిపారు.

## 73వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు



గుమ్మడిదలలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న నేతలు

గుమ్మడిదల, ఏప్రిల్ 18 : మున్సిపాలిటీ కేంద్రంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గుమ్మడదల ప్రముఖులు మాజీ జడ్పీటీసీ కుమార్ గౌడ్, రైతు నాయకులు అమ్మగారి సదానంద రెడ్డి, మద్ది బాల్‌రెడ్డి, చిమ్ముల దేవేందర్‌రెడ్డి, ఆకుల సత్యనారాయణ, పోచుగారి మోహన్‌రెడ్డి, కొత్తపల్లి మల్లేశ్‌గౌడ్, రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు. గుమ్మడిదల మండల పరిధిలోని ప్యారానగర్, నల్లవల్లి, కొత్తపల్లి గ్రామాల్లో ప్రతిపాదిత డంపింగ్ యార్డు నిర్మాణానికి వ్యతిరేకంగా జరుగుతున్న రిలే నిరాహారదీక్షలు శుక్రవారం 73వ రోజుకు చేరుకున్నాయి. నిరసనలో మాజీ సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, మంద భాస్కర్‌రెడ్డి, జగ్గారెడ్డి, బాల్‌రెడ్డి, సూర్యనారాయణ, కలకంటి బాల్‌రెడ్డి, ఆంజనేయులు యాదవ్, ఉదయ్ కుమార్, మద్ది మోహన్ రెడ్డి, ఆయుబ్, నర్సింహులు, బక్క సత్యనారాయణ, మండల జేఏసీ నా యకులు పాల్గొన్నారు.

## సభను విజయవంతం చేద్దాం

**మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి**



ఖానాపూర్‌కేలో వాల్ రైటింగ్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

కల్హేర్, ఏప్రిల్ 18 : అబద్ధాల హామీలిచ్చి అరచేతిలో వైకుంఠం చూపించిన కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పేందుకు పార్టీలకతీతంగా చీమల దండులా ఊరూరా జనం కదలి రావాలని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఖానాపూర్ కే గ్రామంలో ఆయన వాల్ రైటింగ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అన్ని రంగాలల్లో అభివృద్ధి కుంటుపడుతుందని విమర్శించారు. కార్యక్రమంలో బాచేపల్లి పీఏసీఎస్ చైర్మన్ సంగారెడ్డి, నిజాంపేట్ మాజీ సర్పంచ్ జగన్‌చారి, బీఆర్‌ఎస్ యువనాయకులు ప్రశాంత్‌సాగర్, కార్యకర్తలు ఉన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భుపాల్ రెడ్డి

నిజాంపేట్, ఏప్రిల్ 18 : మండల పరిధిలోని బాచేపల్లి గ్రామానికి చెందిన సీహెచ్ రేణుకకు మంజూరైన 15వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును శుక్రవారం మాజీ ఎమ్మెల్యే మహరెడ్డి భుపాల్‌రెడ్డి కుటుంబీకులకు అందజేశారు. సర్పంచ్‌ల ఫో రం మాజీ అధ్యక్షుడు జగదీశ్వరాచారి, పీఏసీఎస్ చైర్మన్ సంగారెడ్డి, ప్రవీణ్ పలువురు ఉన్నారు.

**పరామర్శ**

నిజాంపేట్, ఏప్రిల్18 : నిజాంపేట్ మండల పరిధిలోని ర్యాలమడుగు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ అమర్యానాయక్ తల్లి ఇటీవల మృతిచెందింది. శుక్రవారం కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే మహరెడ్డి భుపాల్‌రెడ్డి పరామర్శించారు. వెంట నాయకులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

జహీరాబాద్, ఏప్రిల్ 18 : రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన న్యాల్‌కల్ మండలం హద్నూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గంగ్వార్ గ్రామ శివారులోని శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. హద్నూర్ పోలీస్‌స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ శ్యామయ్య కథనం ప్రకారం.. స్థానిక గ్రామ సమీపంలోని అల్లాదుర్గం–మెటల్‌కుంట రోడ్డు మార్గంలో గుర్తు తెలియని వ్యక్తి బైక్ వెళ్తున్న క్రమంలో అదుపుతప్పి కింద పడి మృతి చెందాడు. మృతుడి వయస్సు 45 నుంచి 50 మధ్య ఉంటుందని ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

## బైక్ దొంగల అరెస్టు

**సిబ్బందిని అభినందించిన డీఎస్పీ రామోహ్మన్‌రెడ్డి**





వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రామోహ్మన్‌రెడ్డి

జహీరాబాద్, ఏప్రిల్ 18 : జల్సాలకు అలవాటు పడి కొంతకాలంగా జిల్లాలో బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు యువకులను జహీరాబాద్ పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం స్థానిక పట్టణంలోని ఆర్టీసీ బస్‌స్టాండ్ సమీపంలోని ట్రాఫిక్ సిగ్నల్ వద్ద జహీరాబాద్ పట్టణ ఎస్సై కాశీనాథ్ తన సిబ్బందితో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈక్రమంలో అనుమానాస్పదంగా ఇద్దరు యువకులు మోటర్ సైకిల్, యాక్టివా వాహనాలపై జహీరాబాద్ నుంచి హైదరాబాద్‌కు వెళ్తుండగా పట్టుకొని విచారించారు. ఈ విచారణలో జిల్లాలోని పలు ప్రాంతాల్లో వాహనాలను దొంగతనాలకు పాల్పడుతున్నట్లు అంగీకరించారని, జహీరాబాద్ డీఎస్పీ రామోహ్మన్‌రెడ్డి పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేసినే విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. జహీరాబాద్ పట్టణంలోని సుభాశ్ గంజ్‌కు చెందిన మహ్మద్ అల్తాఫ్ హుస్సేన్ (19) ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకండియర్ చదువుచుండగా, మాణిక్‌ప్రభు కాలనీకి చెందిన మైనర్ శ్రీచైతన్య పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్నారని, జిల్లాలోని సదాశివపేట్, జహీరాబాద్, సంగారెడ్డి, హైదరాబాద్ ప్రాం తాల్లో వాహనాలను చోరీ చేశారన్నారు. నిందితుల నుంచి 8 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. దొంగతనాలకు పాల్పడుతున్న సమయంలో ఎవరైనా అడ్డువస్తే దాడిచేసేందుకు కమ్మ కత్తి, చాకును స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. వీరిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చినట్లు వివరించారు. ద్వి చక్రవాహనాలను దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు యువకులను పట్టుకునేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించిన జహీరాబాద్ పట్టణ సీఐ శివలింగం, ఎస్సై కాశీనాథ్, ఐడీ పార్టీ సిబ్బంది ఓందేవ్, సంజీవ్‌రావు, అస్లాం, ఆనంద్‌లను డీఎస్పీ రామోహ్మన్‌రెడ్డి అభినందించారు.

## విద్యుత్ తీగలతో పొంచి ఉన్న ప్రమాదం



ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

వట్‌పల్లి, ఏప్రిల్ 18 : విద్యుత్ స్తంభాలు కిందకు వంగి తీగలు నేలపై దొర్లుతూ ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే నాథుడేలేడని పల్వట్ల గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరెంట్ స్తంభాలు ప్రమాదకరంగా మారండంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన పడుతూ అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని పనులు చేసుకుంటున్నామని పేర్కొంటున్నారు. గ్రామ శివారుల్లోని పొలాల వద్ద కరెంట్ స్తంభాలు పక్కకు వంగాయని, దీంతో తీగలు పొలాలో పడిపోయాయని ట్రాన్స్‌కో శాఖకు చెందిన స్థానిక సిబ్బందితో పాటు మండల స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసినా స్పదించడం లేదని వాపోతున్నారు. వ్యవసాయ పనులకు సైతం ఇబ్బందిగా ఉందని గతేడాది కాలంగా ఇదే పరిస్థితి ఉందని ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించిన నేలగొరిగిన స్తంభాలు, తీగలు సరి చేసి వ్యవసాయ పనులకు ఇబ్బందులు రాకుండా చూడాలని పల్వట్ల రైతులు కోరుతున్నారు.

## బైక్ చోరీలను ఛేదించిన పోలీసులు



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రవీందర్ రెడ్డి

గుమ్మడిదల, ఏప్రిల్ 18 : బైక్ చోరీలను ఛేదించి గుమ్మడిదల పోలీస్‌స్టేషన్‌లో ఏర్పా టు చేసిన సమావేశంలో డీఎస్పీ రవీందర్‌రెడ్డి వివరాలను వెల్లడించారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎండీ నయీమొద్దీన్, ఎస్సై మహేశ్వర్‌రెడ్డి మా ట్లాడుతూ శుక్రవారం గుమ్మడిదల టోల్‌ప్లాజా వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా, హైదరాబాద్ వైపు నుంచి ఒక నంబర్ లేని పల్స ర్ బైక్‌పై ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించగా వారిని విచారించామన్నారు. అందులో ఒకరు మియాపూర్‌కు చెందిన ఎలక్ట్రిషన్ ప్రేమ్‌కుమార్ (21), మరో ఏడుగురు మైనర్లు కలిసి గుమ్మడిదల పీఎస్ పరిధిలో 2 బుల్లెట్ బైక్‌లు, ఒక స్కూటీ, దుండిదల్ పీఎస్ పరిధిలో 2 బైకులు, నర్సాపూర్ పీఎస్ పరిధిలో ఒక బైక్, నల్గొండ జిల్లా చిట్యాల పీఎస్ పరిధిలో ఒక బైక్ మొత్తం 7 వాహనాలను చోరీ చేసినట్లు ఒప్పుకున్నారు. ఏడు వాహనాలు, నాలుగు ఫోన్లు సీజ్ చేశామని తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా ఛేదించి సిబ్బంది కిశోర్, అద్వైతరెడ్డిని డీఎస్పీ అభినందించారు.

### ఇందిరమ్మ ఇండ్లకు అర్హులను ఎంపిక చేయాలి

జహీరాబాద్, ఏప్రిల్ 18 : ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునేందుకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని న్యాల్‌కల్ మండల అభివృద్ధి అధికారి రాజశేఖర్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 19 నుంచి 21వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారికి ఇంటింటికీ వెళ్లి సర్వే చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హులైన వారిని ఎంపిక చేయాలన్నారు. అనార్హులను ఎంపిక చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు

సంగారెడ్డి, ఏప్రిల్ 18 : జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే రెండు వర్గాల మధ్య గానీ కుల మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసినా, పోస్టులు పెట్టినా చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని ఎస్పీ పారితోష్ పంకజ్ హెచ్చరించారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో మాట్లాడారు. శాంతి భద్రతలను దృష్టిలో పెట్టుకొని పోలీసు యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. జిల్లాలో ప్రజలకు పోలీసు యం త్రాంగం సేవలు అందుబాటులో ఉంటాయని అసాంఘీక శక్తులకు తావు లేకుండా ప్రజలు పోలీసులకు సహకిరంచాలని కోరా రు. సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెట్టిన, ఫార్వర్డ్ మెసేజ్‌లు పంపి నా ఉపేక్షించేదని తెలిపారు.

### వివాహానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న సభ్యులు

కోహీర్, ఏప్రిల్ 18 : మండలంలోని సజ్జాపూర్ గ్రామానికి చెందిన వ్యాపార వేత్త ప్రసాద్‌రెడ్డి శుక్రవారం పేదింటి వివాహానికి ఆర్థిక సాయం అందించారు. పీచెర్యాగడి తండాకు చెందిన రామావత్ కిషన్, కవితబాయి కూతురి వివాహానికి రూ. పది వేలు కేపీఆర్ సంస్థ సభ్యులు అందజేశారు. కార్యక్రమంలో వినోద్ కుమార్ రాథోడ్, గిరిజనులు ఉన్నారు.

### 24 నుంచి కేసీఆర్ క్రికెట్ టోర్నీ

మునిపల్లి, ఏప్రిల్ 18 : ఈ నెల 24 నుంచి మండలంలోని పెద్దగోపులారం గ్రామంలో కేసీఆర్ క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు శేఖర్, రాజు, మహేశ్, ప్రదీప్ తెలిపారు. శుక్రవారం మండలంలోని పెద్దగోపులారంలో మాట్లాడుతూ కేసీఆర్ క్రికెట్ టోర్నీకి సంబంధించి వివరాలు వెల్లడించారు. విజేతకు రూ.50వేలు, రన్నర్ విజేతకు రూ.30వేలు అందించేందుకు మునిపల్లి మండల బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి, హైకోర్టు న్యాయవాధి మంతూరి శశికుమార్ స్పాన్సర్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే వారు ఈ నెల 23న సాయంత్రం 6గంటల లోపు తమ జట్ల పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఆర్గనైజర్లు (శేఖర్ 9701503712),(మహేశ్–9705263235), (రాజు–6302387871),(ప్రదీప్ మునిపల్లి–8897103178)నెంబర్లకు సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

### ఇద్దరు అదృశ్యం



నర్సమ్మ(ఫైల్)



నరేశ్(ఫైల్)

మునిపల్లి,ఏప్రిల్ 18 : మునిపల్లి మండలంలో ఇద్దరు వ్యక్తులు అదృశ్యమైనట్లు ఎస్సై రాజేశ్ నాయక్ తెలిపారు. శుక్రవారం మండలంలోని బుధేరా పోలీస్ స్టేషనన్‌లో మాట్లాడుతూ అదృశ్యమైన వారి వివారాలను వెల్లడించారు. కంకోల్ గ్రామానికి చెందిన లింగంపల్లి నర్సమ్మ రెండు రోజుల నుంచి కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు మునిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన తుడుం నరేశ్ స్నేహితుడికి కాల్ చేసి నాకు బతకాలని లేదు.. నేను చచ్చిపోతున్నా అని చెప్పి ఫోన్ స్విచ్ ఆఫ్ చేయడంతో భయందోళనకు గురైన కుటుంబ సభ్యులు బుధేరా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎవరికైనా కనిపిస్తే స్థానిక పోలీస్ స్టేషన్ నెంబర్ 8712656749కు సమాచారం అందించాలని ఎస్సై సూచించారు.

### నేడు టీజీఈజేఏసీ సమావేశం

సంగారెడ్డి, ఏప్రిల్ 18 : జిల్లాలో టీజీఈజేఏసీ కమిటీని బలోపేతం చేసేందుకు జిల్లా సమావేశం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామని టీజీవోస్ జిల్లా అధ్యక్షుడు జావిద్ అలీ తెలిపారు. ఈ సమావేశానికి కేంద్ర టీజీవో కమిటీ అధ్యక్షుడు మారం జగదీశ్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ హాజరుకానున్నారని తెలిపారు. ఈ సమావేశం పట్టణంలోని టీజీవోస్ భవన్‌లో మధ్యాహ్నం 2.30గంటలకు జరుగుతుందని, జిల్లాలోని ఉద్యోగులు తప్పక హాజరు కావాలని కోరారు.